చెయ్యి పెట్టావమ్మా'' అంటూనే భార్యవేపు తిరిగి "వేగంగా వుల్లిపాయ నూరు" అన్నాడు. తీరా చూశాక వంటయింటి అలమారులో పంచదార డబ్బాచాటున యింకా తేలు నక్కేవుంది.

మరుచటిరోజు ఆఫీసుకు వెళ్లేముందు వదిన, ఒకసారి అత్తవారింటికి వెళ్ళమని నచ్చచెప్పింది. సాయంత్రిం అలా చూసుకొనివస్తా నన్నాడు.

సాయంత్రిం వచ్చినవెంటనే ''వెళ్ళారాండి బుచ్చీ" అన్నది. వెళ్ళానన్నాడు క్లుప్తంగా. కానీ విషయాలేమీచెప్పలేదు. కొంతసేపయ్యాక "మనుషులను చూసి మరీ మసలాలండీ ?"

ఎందుకిలా మరిది అంటున్నాడో ఆమెకు అవగాహన కాలేదు.

"సంబంధం చేశారుగాని సంగతులు తెలుసుకున్నారు కాదు."

అన్నపూర్ణ మళ్ళీ మొగం వేలవేసింది. "ఉన్నా, లేకపోయినా నీవెంతో నేనూ అంతే అని పట్టువదలకుండా వుంటే యెవరికోసం లొంగు తారు ? చిత్తం ఐత్తెం అనుకుని కూర్చుంటే లోకువచెయ్యరూ మరి ?"

''నోరుగాని చేసుకోలేదు కదా ?''

"అంతలో కొట్టేసుకుంటామా ? తిట్టేసుకుంటామా ? నిలదీసి అడిగితే ఒంట్లో బాగున్నాక తప్పకుండా దిగబెట్తామన్నారు.''

అన్నపూర్ణ పెద్దనిట్టూర్పు విడిచింది. "రోజూ అలా తోసివేకదా ! ఒకసారి చూసి మరీరండి" అంది.

బుచ్చిబాబు నవ్వాడుగాని యింకేమీ అనలేదు. కానీ ఆ వేళ అన్నయ్య చేయవలసినపని తను చేసినందుకు చాలాసేపు కంగారుపడ్డాడు.

భారీశరీరాన్ని కాస్త పీటమీద సర్ది అన్నాడు "ఆఁ అడగటం మరి చాను—రంగడ్ని యెందుకు పిలిపించినట్లు?".

ఈప్రశ్న కొంచం అసహజమైన స్వరంతో రావటంతో సంకోచితం తోనే "వూరకనే" అన్నాడు.

"అంతేనా?" అర్థోక్తిలో అన్న మామగారివేపొకసారి చూచాడు.

"మీ మనసులో యేంవుందోచెప్పండి" అన్నాడు నిర్మొహమాటంగా.

"ఏంవుంది! ఇప్పుడు వాడేం అఘోరిస్తున్నాడు. ఇంటా వంటా లేని పని చేస్తున్నాడు".

"ఏమిటా పని?" గభాల్న అందుకున్నాడు అల్లుడు.

"పిలిపించినట్లు పిలిపించి వాడికి నేర్పిస్తావటోయ్".

"మేమేం నేర్పించక్ఖర్లేదు. మెత్తగావున్నా నేర్పించేవాడు మీవాడే".

"ఇదిగోనోయ్ — దాపరిక మెందుకూ? కుండమార్పుకు నేను ఒప్పుకోను".

చేతిలో అన్నం, ఛద్రిం యెదురుగానున్న ఆకుమీద పడిపోయింది. ఝల్లిపడ్డాడు. క్రోధారుణిత నేత్రాలతో భార్యవేపు చూశాడు. చలించ నట్లే ఆమె తలదించుకొని నిలుచుంది. చలించిం దిప్పుడు ఛద్రిం. లేచి చెయ్యికడుక్కున్నాడు. గదిలోనికి వెళ్ళిపోయి బట్టలుమార్చి, ఛడాలున తలుపువేసి వీధిలోనికి వెళ్ళిపోయాడు. బొమ్మతో ఆడుకుంటున్న పాప ఝల్లిపడింది. బొమ్మనుగట్టిగా పట్టుకొని కేకవేసింది

అందరి గొంతుకలు కట్టుబడ్డాయ్. అచ్యుతరామయ్యగారు బొజ్జ నిమురుకుంటూ అంగటిగదిలో వాలుకుర్చీమీద చారబడ్డాడు.

